ఒంటరి కెరటం!

★

* రచన: శ్రీమతి బి. భవాని *

డాక్టర్ శ్రీదేవి పేషెంట్లను చూస్తుందన్న మాటేగాని మనస్సు మాత్రం వారు చెప్పే దానిపై లగ్నంకావటం లేదు. మనస్సంతా బాధతో రగిలిపోతోంది. అదివారమైనా విశ్రాంతి తీసుకోకుండా హాస్పిటల్‌కి వచ్చి రోగులతో గడుపుతుంది. అలాంటిది ఈ రోజు అక్కడి వాతావరణం ఆమెకి వెగటనిపిస్తోంది.

పనంతా నర్సుకి అప్పజెప్పి కారు తీసుకుని ఇంటికి బయలుదేరింది. ముసురుకుంటున్న ఆలోచనలతో ఇంటికి వచ్చి 'మంగమ్మా! ఎవరైనా ఫోన్‌చేస్తే నేను లేనని చెప్పు' అంటూ రూమ్‌లోకి వెళ్ళి తలుపులు మూసుకుంది. ఎదురుగా శ్యామ్ ఫోటో వెక్కిరిస్తూ కనిపించింది.

ఈ శ్యామ్ ఆ శ్రీకాంత్ కొడికే కదూ! ఆ రోజులు తనకింకా గుర్తు. ఎన్ని ఆశలూ, ఆశయాలూ వుండేవి ఆ వయస్సులో. ఆనాడు శ్రీకాంత్ పరిచయమయిన రోజు! ఇన్ని సంవత్సరాల తరువాత మళ్ళీ ఈ రోజు కనిపించటం ఎంత విచిత్రం...అప్పటికి ఇప్పటికి ఎంత తేడా...ఇలా ఆలోచిస్తూ మెల్లగా...మెలమెల్లగా గతంలోకి జారుకుంది శ్రీదేవి.

X X X

'హాయ్! శ్రీదేవి ఏమిటి ఇంత ఆలస్యమా?'

'సారీ సీత! పద కాలేజీకి వెళుతూ మాట్లాడుకుందాం.'

'సరె...పద!'

మాట్లాడుకుంటూ ఇద్దరూ కాలేజీలోకి అడుగుపెట్టారు.

'చూడవోయ్ నీ హేండ్‌సమ్ ఇటే చూస్తున్నాడు.'

'అబ్బా! ఇతడికి ఇదేంపని...కరెక్టుగా మనం వచ్చే టైంకి అక్కడ నిలబడతాడు. మనం క్లాస్‌రూంకి వెళ్ళేవరకు చూసి వెళ్ళిపోతాడు.'

'అతడు మనకు సీనియర్! వాడు అతనికి నువ్వంటే ప్రేమను కుంటాను.'

'ఛ...నోరుముయ్యి!'

'ఉన్నమాటంటే ఉలుకెక్కువట' సరే పద క్లాస్‌కి.

అలా అతన్ని ఆమె నెల రోజులునుంచి గమనిస్తూనే వుంది.

ఒకరోజు కాలేజి వదిలాక మెల్లగా ఇంటిదారి పట్టారు శ్రీదేవి, సీత.

'హలో!' అన్న పిలుపు వినిపించి చటుక్కున వెనక్కి తిరిగింది శ్రీదేవి.

'మిస్! మీకు అభ్యంతరంలేకపోతే నేను మీతో కొంచెం మాట్లాడవచ్చా?'

అయోమయంగా చూసింది అతనివైపు శ్రీదేవి.

'నీ హేండ్‌సంతో మాట్లాడిరా' అంటూ తప్పుకుంది సీత.

'చూడండి! నేను మీనుంచి సేహాన్ని ఆశిస్తున్నాను.'

'నా స్నేహమా!' ఆశ్చర్యంగా చూసింది అతనివైపు శ్రీదేవి.

'ఎస్...మీ స్నేహమే'!

'ఎందుకు?'

'స్నేహంకూడా ఎందుకో ఒకందుకు చేస్తారా?'

'చేసేవాళ్లు వుంటారు. అటువంటివాళ్ళే ఈ ప్రపంచంలో ఎక్కువగా వున్నారు. సారీ...నేనలాంటిదాన్నికాను. ఇంత మంది అమ్మాయిలు వుండగా నా స్నేహాన్నే యెందుకు కోరుతున్నారు.'

'అలా అడిగారు బాగుంది. కొందర్ని చూడగానే పరిచయమున్న వ్యక్తులుగా కన్పిస్తారు. వారితో మాట్లాడాలని, స్నేహం చెయ్యాలని అనిపిస్తుంది. అలా యెందుకు అన్పిస్తుంది అన్నదానికి కారణంలేదు.'

'మరి నాకూ అన్పించటంలేదే?'

'ఎందుకండీ అబద్ధాలు చెబుతారు. మీ పెదవులు నా స్నేహం వద్దంటున్నా అందమైన మీ కళ్ళు నాకు నిజాన్ని చెప్పేస్తున్నాయ్!'

ఆడదెప్పుడూ తన అందాన్ని పొగిడే మగాణ్ణి ఎక్కువగా ఆరాదిస్తుంది. ఇది ఆమె లోపం. అతని స్నేహాన్ని స్వీకరిస్తున్నట్లుగా చిన్నగా నవ్వింది. వయసులోవున్న యువతీ యువకులమధ్య స్నేహం ప్రేమకి తప్పకుండా దారితీస్తుంది. వారి ప్రేమ క్షణికమూ కావచ్చు. శాశ్వతమైన బంధమూ కావచ్చు.

ఆడదాన్ని మోసగించాలనుకున్నప్పుడు ప్రతి మగాడు స్నేహంతోనే మొదలు పెడతాడు తన పరిచయాన్ని. అందరి ఆడపిల్లలలాగే ఈ విషయం శ్రీదేవికి తెలీదు. తెలియ చెప్పటానికి తెలిసున్నవారు లేరు. వారిద్దరి మధ్య పరిచయం ప్రేమ అన్న మత్తులోకి దిగిందని వేరే చెప్పనక్కరలేదు.

'క్రాంత్!'

'ఊఁ!'

'రాత్రి నీ బర్త్‌డే పార్టీకి వస్తే నువ్వే నాకు పార్టీ ఇస్తావనుకోలేదు.'

'బాగుందా!'

'కాంత్ మనమలా తొందరపడటం...మంచిదికాదని పిస్తోంది.'

'తొందరపడ్డాము కదా! ఇక ఆ విషయం వదిలేయ్. మళ్ళీ ఇంకోసారి తొందరపడాలనిపిస్తోంది.'

'కాంత్! నన్ను మోసముచేయవు కదూ!'

'నో డియర్! అటువంటి మాటలు ఇప్పుడు కాదు. పద వెళదాము.'

ఈ సమాజం పెట్టిన కట్టుబాట్లని కాదని పెళ్ళికాకుండానే ఇద్దరూ శారీరకంగా ఒకటయ్యారు. తరుచు కలుస్తూనే వున్నారు. ఫలితంగా గర్భవతి అయ్యింది శ్రీదేవి.

ఈ విషయాన్ని శ్రీకాంత్‌కి చెప్పాలని గబగబా తయారవ్వటం మొదలుపెట్టింది.

'అప్పుడే శ్రీదేవి...శ్రీదేవి అన్న పిలుపు వినిపించింది.

'అబ్బ ఎందుకే అలా అరుస్తావ్! నాకు చెవుడులేదన్న సంగతి నీకు తెలుసు కదా!'

—ATHMAS

With Best Compliments From:

THERE IS JOY

WHERE THERE IS



JOTHI

Engineering Works

INDUSTRIAL ESTATE,

MADURAI—625 007

With best compliments from :
UNIVERSAL LAUNDROMAT



Reversible cloth, Washing Machine - fully stainless steel.
Approved by Quality Control Centre
Phone : 26035
Mfrs. :
EMPIRE INDUSTRIES
No. 5, Corporation Shopping Complex
JAIL ROAD, COIMBATORE-641 018.

'ఈ విషయం విన్నావా?'

'ఏ విషయం.'

'శ్రీకాంత్ పెళ్ళి విషయం.'

'శ్రీకాంత్‌కి పెళ్ళా? ఏమిటి నువ్వు చెప్పేది.'

'అవును. నా కిప్పుడే తెలిసింది. నీకు చెప్పిపోదామని వచ్చాను వెళతాను.' అంటూ పిడుగులాంటి వార్త చెప్పి వెళ్ళిపోయింది సీత.

శ్రీకాంత్ రూంకి బయలుదేరింది. సీత చెప్పిన మాటలే చెవిలో ప్రతిధ్వనిస్తుంటే గది తలుపు తట్టింది.

'ఓ నువ్వా! నీ కోసమే ఎదురుచూస్తున్నా రా...రా.'

'కాంత్! నువ్వు వివాహం చేసుకోబోతున్నావా?'

'ఔను. నేను మనిషిని కానా?'

'కాంత్...మరి నేను.'

'నువ్వా...నువ్వూ వివాహం చేసుకో.'

'ఎవరిని?'

'నీకు నచ్చినవారిని.'

'నాకు నచ్చింది నువ్వే కదా!'

'నాకు నువ్వు నచ్చలేదే.'

'మన ప్రేమ అంతా వట్టిదేనా. నన్ను అనుభవించటం వట్టిదేనా. నో...నో ప్రేమ ఎప్పుడూ ఒట్టిదికాదు. అనుభవాన్ని ఇద్దరం కలిసి పంచుకున్నాం. కాని, ఫలితాన్ని నేను అనుభవిస్తున్నాను.'

'అంటె?'

'నేను గర్భవతిని.'

'మైగాడ్! ఇంతదాకా యెందుకు తెచ్చావు పరిస్థితిని.'

'తెచ్చింది నువ్వా నేనా? ఇప్పుడు నన్నేంచెయ్యమంటావ్!'

'ఇదిగో పట్టు...ఈ డబ్బు తీసుకుని వెళ్ళి ఆ బరువు దించుకో. అయినా నువ్వు జాగ్రత్త పడతావనుకున్నాను.'

శ్రీకాంత్ మాటలకు శ్రీదేవి మనస్సు కోపంతో ఊగిపోతోంది.

'ఈ డబ్బుతో పూర్తవుతుందా మనమధ్యవున్న ప్రేమ!'

'చూడు డియర్! ప్రేమంటే నా ఉద్దేశ్యంలో కోరిక.'

'అంటే నాపై కోరికేగాని ప్రేమ లేదా?'

'అహ...నీపై కోరిక వున్నంతసేపు ఆ ప్రేమ వుంది. కోరిక తీరింది. ప్రేమ తీరిగింది.'

'ఇంత కాలం నాతో ప్రేమ నాటకం ఆడావా?'

'నాటకమా...చూడు తప్పకుండా నీదే. నేను స్నేహం కోరివస్తే, నా వ్యక్తిత్వాన్ని పసికట్టకుండా నాతో స్నేహం చేసావు. అయినా నీలాంటి అమ్మాయిలు ప్రేమకు తప్ప పెళ్ళికి పనికిరారు.'

'ప్లీజ్ శ్రీకాంత్! నన్ను పెళ్ళిచేసుకో. నా కోసంకాదు మన బిడ్డకోసం! ఈ సమాజంకోసం. ఎంతో చులకనగా చూసే ఈ సమాజంలో నేను ఒంటరిగా ఎలా జీవించగలను. పోనీ కనీసం తాళినైనా కట్టు. ఆ తర్వాత నా దారిన నేను



పోతా. తాళిలేని మోసపోయిన ఆడదాన్ని అందరూ సొంత 'ప్రాపర్టీ'లా చూస్తారు.'

శ్రీదేవి బ్రతిమాలటాన్ని చూచి శ్రీకాంత్ మరింత రెచ్చి పోయాడు.

'నో...నేనాపని చెయ్యను. తాళికట్టిన క్షణంనుంచి నువ్వు నా భార్యవు అవుతావు. అయినా ఏంచూసి వివాహం చేసుకోమంటావు. లక్షల కట్నం ఇస్తావా...తిరగటానికి కారు ఇవన్నీ ఇస్తానంటే ఓకె!'

'ఇవన్నీ ఇవ్వలేకపోయినా నా ప్రేమను, ప్రాణాన్ని యిస్తాను.'

'పైసా విలువ చెయ్యని నీ ప్రేమ ఎవరిక్కావాలి'!

'చూడు! నీలాంటి అమాయకురాల్లు వున్నంత కాలం నాలాంటి వాళ్ళు వుంటూనే వుంటారు. ఈ డబ్బు తీసుకొని వెళ్ళిపో! మళ్ళీ నాక్కనిపించకు.'

అంతవరకు సహనంగా వున్న శ్రీదేవి ఇక భరించలేక పోయింది. వెంటనే శ్రీకాంత్ చెంపమీద అరచేత్తో బలంగా కొట్టింది.

'ఛీ నీ డబ్బు ఎవరికి కావాలి! గుడ్డిగా నిన్ను నమ్మడం నాదే పొరపాటు. ఆడది అణువులా అనిగిమణిగి వుంటుంది. అవసరం వస్తే ఆటంబాంబులా ప్రేలుతుందన్న విషం గుర్తుంచుకో! కాలం ఎప్పుడూ ఒకేలా వుండదు. ఇంతకు ఇంతా అనుభవిస్తావ్! నీ జీవితం ఎప్పటికైనా డస్టబిన్‌లో చెత్త కాగితంలా మారక తప్పదు.' కోపంగా బయటకు వచ్చేసింది. పరిస్థితి అంతా అంధకారంలా తయారయినట్లు అనిపించింది. ఆ వూరు వదలి మద్రాస్‌లోవున్న తన పాత స్నేహితురాలి దగ్గరకు బయలుదేరింది.

'దేవి నువ్వా! ఇప్పుడు వచ్చావేమిటి ఎలా... వున్నావ్?' ప్రశ్నించింది స్నేహితురాలు సత్య!

'సత్యా! నేను మోసపోయాను.'

'జీవితంలో ప్రతి ఒక్కరూ మోసపోతూనే వుంటారు.'

'నేను ప్రేమలో మోసపోయాను.'

'అనుకున్నాను. నీలాంటి ఒంటరి అమ్మాయిలు మోస పోయేది ప్రేమలో!'

"ఇప్పుడు నన్నేం చేయమంటావు."

"అది నువ్వు నిర్ణయించుకోవాలి!"

'నాకు చావాలనిపిస్తోంది.'

'చావడానికి ఇంత దూరం రానక్కరలేదు.'

'నీ సలహా కొరకు వచ్చాను.'

'ఒకరి సలహాతో బ్రతకకూడదు.'

'ఏం చెయ్యమంటావు సత్యా! నాకు బ్రతకాలనే వుంది. నా బిడ్డని చంపుకోవాలన్నిలేదు.'

'నిజంగా!'

'ఔను! నాకు బ్రతకాలనే వుంది. ఆ మూర్ఖుడు చేసిన పనికి నేనెందుకు చావాలి. చచ్చి ఏం సాధించాలి! కాని...'

'ఆ పేశావేం!'

'ఈ సమాజ దూషనలనుంచి నన్ను నేను తట్టుకొని నిలబడగలనా!'

వద్దు దేవి వద్దు. నీ మనస్సుకు బలహీనతే చోటివ్వకు. ఈ సమాజాన్ని నువ్వు పట్టించుకోకు! బ్రతకాలనే నీ కోరికను ఈ కుళ్ళిపోయిన సమాజం కొరకు చంపకు!'

"ఏ ఆధారంతో నన్ను బ్రతకమంటావ్!"

'నీకేం...ఉన్నచదువు నిన్ను పోషిస్తుంది. ప్రైవేటుగా ఇంకా చదువుకోవచ్చు!'

"కాని!"

'ఇంకేం చెప్పకు. నువ్వు నా దగ్గరే వుండు. నీ చదువుకు సహాయపడతాను. మగవాడు తోడులేకుండా ఆడది ఒంట రిగా జీవించగలదు' అని నిరూపించేలా నిన్ను తయారు చేస్తాను. నేను కూడా ఓ మోసగాని వలలో చిక్కి మోస పోయి అతనికి దూరంగా ఉద్యోగం చేస్తూ ఒంటరిగా జీవిం చటం లేదూ! నువ్వూ అంతే!'

'నీ జీవితం వేరు!'

'అందరి జీవితాలు ఒక్కటే అమాయకంగా, భయంగా

ప్రవర్తిస్తే ఈ సమాజం పీక్కుతింటుంది. ఎదురు తిరిగితే కుక్కిన పేనులా పడివుంటుంది. నీవు మనసులో ఏ ఆలోచనకు తావిత్వకు! సరైన నిర్ణయం తీసుకో! నా సహాయం ఎప్పుడూ వుంటుంది.'

ఆ రోజు అలా సత్య చెప్పిన ధైర్య వచనాలతోనే గడిపింది.

తర్వాత రోజు...

'సత్యా! నేను బిడ్డకి జన్మనివ్వదల్చుకున్నాను. ఏ పాశం నన్ను చావకుండా ఆపిందో అదే పాశం నాకు ధైర్యాన్నిస్తుంది. ఒక తల్లిగా నా బిడ్డకి ఆదర్శజీవితాన్నిస్తాను.'

ఆ నిర్ణయంతోనే ఎంతోమంది చూపుల బాణాలతో గ్రుచ్చుతున్నా, మనస్సు రాయి చేసుకొని శ్యామ్‌కి జన్మనిచ్చింది తను. కష్టపడి పెంచింది తను. శ్యామ్ శ్రీకాంత్ కొడుకే అని మర్చిపోయింది ఇన్నాళ్ళూ. ఇప్పుడు కనిపించి గుర్తుచేసాడీ శ్రీకాంత్! ఎంత హీన (దీన) స్థితిలో కనిపించాడు తన జీవితం బాగుచేయమన్నాడు. మరి ఇన్నేళ్ళ నా జీవితం, సత్య సహాంతో తను డాక్టరు కాగలిగింది.

ఆరు సంవత్సరాల తర్వాత శ్రీకాంత్ ఇదే కన్పించటం. ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నాడట!

మగవాళ్ళకి ఎంతబాగా చేతనవుతుంది మోసంచేయటం!

స్త్రీ మగవాడి వినోదానికై సృష్టించబడ్డ ఓ బొమ్మ!

అణిగి వుండే ఓ జీవశ్చవం!

X X X

'అమ్మగారూ ఫోను' పనిమనిషి మంగమ్మ హడావుడిగా వస్తూ చెప్పింది.

ఆలోచనల నుడిగుండంనుంచి ఒకేసారి బయటపడింది

"కథాంజలి" స్వర్ణోత్సవ సంచికకు మా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు!



శ్రీదేవి. 'ఎక్కడనుంచి.'

'హాస్పిటల్‌నుంచి అమ్మగారూ!'

'సరే నువ్వు పనిచూసుకో' విసురుగా ఫోన్‌వద్దకు వచ్చింది.

'డాక్టర్, ఇక్కడ పేషంట్ పరిస్థితి సీరియస్‌గా వుంది. మీరు అర్జంటుగా రావాలి' అవతలనుంచి నర్సు మాట్లాడుతోంది.

'సరే' ఫోన్ పెట్టేసి వేగంగా కారులో బయలుదేరింది హాస్పిటల్‌కి. హాస్పిటల్‌కి వస్తూనే పేషంట్‌ని పరిశీలించి ఆశ్చర్యపోయింది. అతడు శ్రీకాంత్!

'పరిస్థితి ఇంత సీరియస్‌గా ఎలా మారింది!'

'పాయిజన్ తీసుకున్నారు' కంగారుగా అంది నర్స్!

'నేను ఇంటి కెళ్ళినప్పుడు బాగానే వున్నాడు.'

'అదే నాకు అర్థంకావటంలేదు.'

అతనివంక పరీక్షగా చూసింది. అప్పటికి ఇప్పటికి అతనిలో ఎంత తేడా! అతని స్థితిచూసి రవంతసేపు జాలి పడి మళ్ళీ మామూలుగా మారిపోయింది.

శ్రీకాంత్ నాడిని పరిశీలించింది.

పరిస్థితి చేజారిపోయినట్లుగా వుంది.

వెంటనే స్టెతస్కోప్‌తో పరిశీలించింది. చ్చ!

వెంటనే ఆక్సిజన్ సిలిండర్ అతని ముఖానికి అమర్చారు! అయినా లాభంలేకపోయింది.

శ్రీకాంత్ శరీరాన్ని అటు కదిల్చారు. అప్పుడు కనిపించింది ఓ తెల్లటి కాగితం!

వెంటనే ఆ కాగితాన్ని తీసుకుంది శ్రీదేవి.

మడతవిప్పి చూసింది.

దేవి...

దయచేసి ఈ ఉత్తరాన్ని ఆఖరువరకూ చదువుతావని ఆశిస్తున్నాను. నేను నీకు చేసిన ద్రోహాన్ని తల్చుకుని దీన్ని చెత్తబుట్టలో పడేయకు. ఆనాడు నిన్ను మోసంచేసి తృణీకరించి కట్నమున్న మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాను. అయినా నా కామ తృష్ణకు నీలాంటి ఎందరో ఆడపిల్లలు బలయ్యారు. నా భార్య ఇంటివద్ద వుండగానే బయటి అమ్మాయిల్ని నా 'కోరిక' తీర్చుకోవడానికి తీసుకెళ్ళేవాడిని. ఇది సహించలేని నా భార్య ఉరిపోసుకు చని



పోయింది. ఆమె చనిపోయాక తెల్సింది నేను కోల్పోయిన సౌభాగ్యాన్ని. ఎందరో ఆడపిల్లల ఆక్రందనలు శాపాలుగా మరెందరో ఆడపిల్లల ఆవేదనలు నాలోని జ్వాలలుగా మారాయి. ఫలితంగా నేను చాలా హీనాతిహీనమైన సుఖ వ్యాధికి బలైపోయాను. పిచ్చివాడిగా మారిపోయాను. 'నా' అన్న వాళ్ళను నా హీన ప్రవర్తన ద్వారా దూరం చేసుకున్నాను. పశ్చాత్తాపంతో రగిలిపోయాను.

ఆఖరి దశలో హాస్పిటల్‌కి చేరాను! నువ్వు యిక్కడ డాక్టరుగా ప్రత్యక్షమవ్వటం నా శరీరాన్ని తూట్లతో పొడిచినట్లనిపించింది. ఈ స్థితిలో నన్ను చూసి నామీద కోపాన్ని చంపుకోలేక వేగంగా ఇంటికి వెళ్ళిపోవటం నన్ను మరీ దిగజార్చింది. నేను జీవితంలో ఎవరికీ మంచిపని చేయలేదు. బ్రతికుంటే మరెంతమంది ఆడపిల్లల ఆక్రందనలు శాపాలుగా వినాల్సి వస్తుందో అందుకే ఒకేఒక మంచిపని చేయాలనుకున్నాను! అందుకే...అందుకే చావాలనుకున్నాను. నా దృష్టిలో చావటమే మంచిపని! నేను మరణించటంవల్ల ఎంతమంది ఆడపిల్లలు ఆనందంతో నాట్యం చేస్తారో నాకు తెల్సు! నీవు మరీ సంతోషిస్తావని నాకు తెల్సు! అందుకే ఈ జీవితాన్ని చాలిస్తున్నాను...కనీసం నువ్వయినా నా వేదనను అర్థచేసుకుంటే నాకు అంతేచాలు! నా శవాన్ని చూసి కనీసం నీవు ఒక్క కన్నీటిచుక్క రాల్చితే నా ఆత్మకు కొండంత ఆనందం...

నీ కాంత్!

'శ్రీకాంత్ వ్రాసిన లెటరు చదువుతూ శిలాప్రతిమలా నిలబడిపోయింది శ్రీదేవి.

*